# 87- మక్కా ఆదేశాలు

عن ابن عباس ﵁ قال: قال رسول الله ﷺ يوم فتح مكة: **((إنّ البلد حرّمه الله، لايعضد شوكُه ولا ينفَّرُ صيده ولايلتقط لقطته إلاّ من عرّفها))**

ఇబ్నె అబ్బాస్ రజియల్లాహు అన్హు కథనం: మక్కా జయింపబడిన రోజు ప్రవక్త ﷺ ఇలా ఆదేశించారుః **"ఈ నగరాన్ని అల్లాహ్ గౌరవప్రదమైన క్షేత్రంగా నిర్ణయించాడు. ఇక్కడ ఓ చెట్టు యొక్క ముల్లు సయితం**

**విరిచేయరాదు. జంతువుల్ని వేటాడడం, వాటిని తరమడం లాంటివి చేయరాదు. నేల మీద పడిన వస్తువులను ఎవ్వరూ తీసుకోరాదు. కాకపోతే దాన్ని దాని యజమానికి అప్పగించే ఉద్దేశ్యంతో తీసుకోవచ్చును".** (ముస్లిం).

### ఇహ్రాం స్థితిలో ఉన్న వ్యక్తి (ఏఏ ప్రాణుల్ని) చంపవచ్చును?

عن عائشة رضي الله عنها عن النبي ﷺ أنه قال: **((خمس فواسق يقتلن في الحل والحرام: الحية والغراب الأبقع والفأرة والكلب العقور والحديّا))**

ప్రవక్త ﷺ సెలవిచ్చారని, ఆయిష రజియల్లాహు అన్హా ఉల్లేఖించారు: **"హానికరమయిన ఐదు ప్రాణులను "హరం" లోపల, వెలుపల ఎక్కడయినా చంపవచ్చును. అవి: పాము, కాకి, ఎలుక, కరిచే కుక్క మరియు గద్ద".** (బుఖారి, ముస్లిం).

## విశేషాలు:

1- మక్కా చాల గౌరవప్రదమైన స్థలం.

2- అక్కడ చెట్లు నరుకుట, నేలపై వేటాడుట లాంటి కార్యాలు నిషిద్ధం.

3- నేలపై పడిన వస్తువులను తీసుకొనుట కూడా యోగ్యం కాదు. కాని వాటిని వాటి అసలు యజమానికప్పగించే ఉద్దేశంతో మాత్రం తీసుకోవచ్చును.

4- ఆ ప్రాంతములో హానికరమయిన ప్రాణుల్ని మాత్రం చంపవచ్చును. ఉదా: పాము, కాకి, ఎలుక, కరిచే కుక్క, గద్ద మొదలైనవి.